

పిల్లలు
నీతి కథలు,పాటలు,పెంపకం
పద్య కథలు


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050014998

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పద్యకథలు.

(మూఁడవ తరగతికి)

గ్రంథకర్త:
ఉభయభాషాప్రవీణ
జంపాల వేంకటనృసింహాము చౌదరి
తెలుఁగు పండితులు, బోర్డుహైస్కూలు, దుగ్గిరాల.

ప్రకాశకులు
రాధాకృష్ణ అండు కంపెనీ,
ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు, బెజవాడ.
1934.

వెల రు 0—2—0

పీఠిక.


నీతులను పద్యములలోఁ జెప్పినచో నవి చదువు[redacted] రమ్యముగా నుండుటయేగాక యా నీతిపద్యములును, వానిద్వారా నేర్చుకొనిన నీతులును జీవితాంతము వఱకును జ్ఞప్తియందుండును. అందుచేఁ బద్యకథలను ప్రాథమిక పాఠశాలలలోని పై తరగతుల బాలురకొఱకు బ్రచురింపనెంచితిని. ఆయా తరగతుల బాలుర మానసికాభివృద్ధినిబట్టి యీ పద్యకథల యందలి భావములు, శైలి క్రమముగాఁ గ్రింది తరగతి పద్యవాచకములో కంటె పై తరగతి వాచకములో హెచ్చుచుండును. విద్యాశాఖాధికారులును, ఇతరులును ఈ గ్రంథ ప్రచురణమునకుఁ దోడ్పడుదురు గాక!

దుగ్గిరాల,
27—12—1934.

విధేయుఁడు,
జంపాల వేంకటనృసింహము.

పద్యకథలు.

పిల్లులు : కోతి.



సీ॥ రెండుపిల్లులు రొట్టెయొక్కండు తెచ్చి
రెండుగాఁజీల్చి "పెద్దగానుండు ముక్క
ఏను భక్షింతు నేనె భక్షింతుననుచు
పోరి పోరి తుదకు తమ పోరుతెగక

గీ॥ కోతిఁగన్గొని "యయ్యా! మాఁకుగల పోరు
తీరునట్టులీ ముక్కలం దెలివితోడ

సమముగాఁ జేసి పంచుఁడు సంతసింతు''
మనుటయు నటులె చేయుదుననుచుఁ జెప్పి 2

గీ॥ త్రాసుతెచ్చి యాముక్కలా త్రాసునందు
రెండు ప్రక్కలయందును రెండునుంచి
పెద్దముక్క హెచ్చని కడుఁ బెద్దముక్క
దానినుండి కొఱికితినెఁ దానె యద్ది 3

గీ॥ అట్లు పెద్దముక్క కొఱుక నదియ చిన్న
ముక్కయయ్యె నదికని "యీముక్క చిన్న"
దంచు తననోటిలో నుంచుటరసి యంతఁ
బిల్లులు మనమునందురపిల్లి యనియె 4

గీ॥ "ఆర్య! మేమె పంచుకొనుట కాత్మనెంచి
తిమిఁక మీరు శ్రమపడక రెండు ముక్క
లవ్విగైకొని సమముగునట్లుచేసి
తిందు''మనుటయుఁ గోతి యాతెఱఁగునెఱిఁగి 5

గీ॥ చాలుఁ! జాలు! మీబుద్ధుల సరణితెలిసె
పెద్దఁజేసి నాతలపయిఁ బెట్టినట్టి
పనిని పూర్తిసేయకమున్నె బాధపెట్టి
వలదటంచును జెప్పుట బాగుకాదు.'' 6


గీ॥ అనుచు నందొక్క ముక్కనుదినియె నంత
అయయో! మిగిలిన యామ్ముక్కనైన నిందు
మేమిరువురమును భుజించి మీకుమ్రొక్కి
వెడలుదుమనుటయుంగోతి బిట్టునలిగి 7

గీ॥ మీకు నిరువురకును గడుఁ మేలెఱింగి
పోరుతీర్చితింగాన నీముక్క నేను
తినఁగఁ దగదొకో! యనుచును దినియె నంత
తుదకు మిగిలిన ముక్కయుఁ వదలకుండ 8

గీ॥ పిల్లులదిగాంచి కడుదుర పిల్లి యకట!
భయముచే నొకమాటయుం బైకిననక
ఏడ్చుచుంబోయె కఁ ముఁగృశించి; యట్ల
యగునుగాదె తగవులాడునట్టి ప్రజకు? 9

గీ॥ భాగముల్ తెగక వివాదపడుచుఁ గోర్టు
లెక్కెడి జనుల కెందు లాభింపఁబోదు
హెచ్చో! తగ్గో! రాజీని కావించుకొనెడు
నరుడు సుఖమందు; నతని ధనమ్ము హెచ్చు. 10

నక్క : కొంగ.



సీ॥ నక్కయొక్కటి కొంగను "నాగృహమున
భోజనముసేయ రండని" బుజ్జగించి
పిలువఁ గొంగయు నెంతేనిఁ బ్రేమతోడ
దనను బిలిచెనటంచు సంతసమునెంది 1

సీ॥ "ఆర్యా! వత్తు"నని తన గృహమ్మునందు
విందుసలుపు వేళ వఱకు వేచియుండి
నక్క యింటికిఁ జనె భోజనముసలుపమి
నాకలిగొనుచు త్వరమెయినారగింవ 2

గీ॥ ఇంటిదఱి కేగునపుడ యావంటకముల
కమ్మవాసనల్ నల్లడఁ గ్రమ్మి కొంగ
కాకలి పెరిగి నోరూరె నంత నక్క
వచ్చి కొంగకుఁ గావించె స్వాగతమ్ము 3

గీ॥ కొంగకుఁ బరాభవమ్ము సేయంగ నెంచి
నక్క వెడలుపుగల పాత్రయొక్కటిఁ గొని
యందు సన్నంబువడ్డించి హాయిగాఁగ
తినుమటంచు మర్యాదగా ననుచునుండె 4

గీ॥ కాని తనకు తినఁగవీలుకాని పాత్ర
యగుట ముక్కుతోఁ బొడువఁగా నన్నమవలి
కివలి కరుగ భోజనము కావింపకుండె
కొంగ; తృప్తిపడుచు నక్క కుడుచుచుండె 5

గీ॥ వీలగు మఱొక్క పాత్రలో విందుగుడిపి
సంసఁదలఁపక గడుఁదలవంపుగాఁగ
“కడుపునిండెనె?” యనుచుఁ నక్క వచియింప
మాఱుపల్కక యింటికి మఱలెఁ గొంగ 6



గీ॥ కొన్ని దినముల తరువాతఁ గొంగ నక్క
యింటి కరిగి "మాయింటికి నేగుదెంచి
భోజనముసేయ రండ''ని ముచ్చటగను
బిలువ సంతసమ్ముఁ గనుచు వెడలె నదియు 7

గీ॥ మూతి యిరుకైన పాత్రలో భోజనమ్ము
పెట్టి "బావగారు! తినుఁడు! ప్రీతితోడ''
ననియెఁ గొంగ; కమ్మనితావి కలరిపాత్ర
కడకుఁ బోయి భుజింపఁగా గడగెనక్క. 8

గీ॥ మూతికడనున్న కొంచెము ముట్టెఁగాని
తక్కినది పాత్రయడుగునఁ దనరుచుంట


కుడువవీలు కన్పడకున్కి కుందఁజొచ్చె
రుచులు పెనగొని నోటనీరు కురియంగ. 9

సీ|| కుడువఁగా లేక దగ్గరఁగూరుచుండి
నక్క యాకలిబాధచే నవయుచుండ
బావగారు! తినుడనుచు భక్తినభిన
యింపఁదొడఁగెఁ గొంగనిజము నెఱిఁగితాను

గీ|| కొంగ యభినయమది నక్కకుం దెలిసియు
మాఱుపల్కక దూషింప మనసురాక
పైకిఁగన్పడ నీకలోవలనదెల్లఁ
దనదు మోసపుఫలమని తలచియేడ్చె. 10

గీ|| ఒరుల కపకారములుసేయు నరులుతాము
ఎన్నిరెట్లో బాధలనుభవింతురు తుదకు
కొంగకుఁ బరాభవము సేసికొలది దినము
లందె నక్కపరాభవమంద లేదె? 11

తోడేలు : మేకపిల్ల.



సీ॥ ఒక్కనాఁడొక్క తోఁడేల దొక్కచోట
నేటిలో నీరుత్రావుచు నీటిదిగువఁ
జేరి దాహమ్ము తీరఁగా నీరుత్రావు
మేకపిల్లనుజూచి యిమ్మెయిని బల్కె 1

గీ॥ "అకట! నానీరు ముఱికియౌనట్లు సేయు
దేల? నీకింతపొగరాయె? యిట్లురమ్ము
నీకుఁదగిన శిక్షసలిపి నీమదమ్ము
నణఁతు" ననుటయు నాపిల్లయదరి వడుచు 2

గీ॥ మేనువణకంగ వినయమ్ము మెయినిబల్కె
"అర్య! నీటికిదిగువ నేనణఁగియుంటి
నెట్లు నానీరు నీకడకేగుఁజెపుమ?—
నీకుఁ గీడుసేయఁగ లేదు నిజముచూవె!" 3

గీ॥ అనినఁ దోడేలు తనయసత్యమ్ము నెఱిఁగి
ఏల తిట్టితివితరుల యెదుటనన్ను
ఆరుమాసము లకుఁబూర్వ?" మనిన "నేను
జననమందితి మూడుమాసముల నాఁడె". 4

గీ॥ అనియె మేకపిల్ల "మఱచియుంటి! నీదు
"తండ్రిననుఁ దిట్టె యావనితప్పుకాదె?
అనుచుఁ దోడేలు వడివడినజముఁ జేరి
తండ్రితప్పించి నినుజంపఁ దలతు"ననిన 5

గీ॥ "తండ్రి తిట్టఁగా లేదబద్ధంబు నెవఁడొ
చెప్పె; నాతని పేరును జెప్పు"మనిన
"నన్నునిట్టి ప్రశ్నములు పొనర్పనగునె?
ఇంత తర్కమా? నీ"కని యెగిరెఁబైకి. 6

గీ॥ తండ్రితప్పునకయి నను దండనమ్ము
సేయఁదగునె?" యటంచు వచింపఁ "జాలు!
కట్టిపెట్టు మిథ్యర్థముల్ కఱుకు మోపి
ఇచ్చవచ్చినట్టులు వచియింపనగునె? 7

గీ॥ తండ్రిసేయు ఋణమ్ములు తనయుఁడెట్లు
తీర్చునోయట్ల తననోరు తీటగాగ
తండ్రి తిట్టిన తిట్లకు దండనంబు
నీవపొంద వలయునంచు నిర్ణయింతు 9

గీ॥ అనుచుఁడాఁ జేలు నాపిల్లనదిమిపట్టి
గోళ్లతోఁ జీరి చేతితోఁ గొట్టి చంపె
దుష్టులగువారు శిష్టులతోడఁ దగవు
నెట్లొ కల్పించుకొనుచు హింసింతురు కాదె? 10

నక్క : ద్రాక్షపండ్లు



సీ॥ నక్కయొక్కఁడాకలిచేత నవయుచుండి
ద్రాక్షగెలలను జూచి సంతసముతోడ
నెగిరి పట్టుకొనఁగఁ బ్రయత్నించి యందు
కొనఁగఁజాలక లతకేడఁగూడుచుండె. 1

గీ॥ కూరుచుండి యత్నముఁ జేకూరుననుచు
నాసచెంది మరల గెలలందఁగోరి

హెచ్చుయత్నముతో దెచ్చి యెగురువేళఁ
జిలుక యొకటి ద్రాక్షకడకుఁ జేరి చూచె. 2

గీ॥ నక్క బావ! యెగిరెదేల? యెక్కి యిచ్చు
వచ్చునన్ని పండ్లుతిని పోవంగరాదె?
ఏల యిట్లు ఫలములేక యెగురుచుండు
వందనిఫలమ్ముఁ గోరుట హాస్యముకద? 3

గీ॥ అనిన "ఛీ! పుల్లనిఫలమ్ము లందఁగోరు
దురొకో! పుల్లనివని కాలితోఁ దన్ను
చుంటిఁ! బుల్లని ద్రాక్షల నొల్ల నే" న
టంచు గంభీరముగ బల్కె నాలకించి 4

గీ॥ చిలుకయనియెను 'బావ! రుచిగల ఫలము
లివి యొసంగెదఁ బ్రేమతో నెట్లొతినుము
పూర్వ మెప్పుడీపండ్లను పుల్లనక
తిందు విపుడేల యిటులల్గితివొకో! చెపుము!' 5

గీ॥ అనుచు నాలుగుపండ్లు నీయంగఁగుడిచి
ఎంతయుందినుకోరిక హెచ్చ నోపఁ
జాలక చిలుక నడిగినఁ జాలపండ్ల
నిచ్చుననుచు నక్క తలంచి యిట్లనియె 6

గీ॥ 'మంచిమాటల నెంతో లాలించినన్ను
గారవించుటఁ గోరిక కల్గెమదిని
నాకుఁ గల విదువు బాగుగానుండునేని
కుదుతు లేకున్న నావలవిడుతు సుమ్ము" 7

గీ॥ అనినఁ జిలుక నవ్వుచు జెప్పె నయయొ! నేఁడు
చిలుకలకుఁ బండువౌటచేఁ జిలుకలెల్ల
నిదిగో! వచ్చుచున్నవి చూడు! మీఫలమ్ము
లన్నియును జాలవెట్టిత్తు నకటనీకు! 8

గీ॥ అనిన నక్క హాస్యముకోఁజకంటిఁగాక
పుల్లనివని తన్నిననండ్లు ముట్టుటెట్లు?
పోయివచ్చెదననుచును మోమునందుఁ
జింత కన్పట్ట నెచటికో చేరెనంత 9

గీ॥ అందరాని వస్తువులు నింద్యమ్ములనుచు
గొందఱీసడించుచుఁ బలుకుదురుకాని
దఱికివచ్చుచో మ్రింగఁగానరయుచుందు
నక్క ద్రాక్షలం దిననెంచిన విధముగను 10

రామకోటయ్య : చుట్టలు, సిగరెట్లు.

—:0:—

గీ॥ బాలుఁడొక్కఁడు గుణియాచుఁ గ్రాలువాఁడు
రామకోటయ్య బెజవాడ గ్రామవాసి
చెడ్డబాలురతోఁజేరి చెలిమి చేసి
చుట్ట త్రాగఁ గడఁగెవారుల్ చూడకుండ 1

గీ॥ అంతఁదెలిసి తండ్రియడుగ నతడు బొంకెఁ
జుట్టత్రాగడు వేళఁ బొంచుకొనియుండి
పట్టుకొని యసత్యమ్మును బయలుపెట్టి
రెండు తప్పులతనికి వర్ణించిచూపి 2

గీ॥ చుట్టలందావవలదని గట్టిగాఁగఁ
జెప్పియవల గురువుతోడఁ జెప్పెఁగాని
మానఁడాయెను బాలుండు పూనియెంతొ
కాలమునుండి నేర్చిన కతనఁదాను. 3

గీ॥ గుఁరుడు నికొటైనువిషము నీగుండెలందుఁ
జేరి చచ్చెదవంచును జెప్పెఁగాని

చాటునంగాల్చుచుండె విషమును తెలిసి
యొప్పుకొనియుఁ జుట్టలుగాల్చు టుడుగఁడాయె 4

గీ॥ యౌవనమ్మది వచ్చిన యవల తెచ్చి
కాలువంబూనె నెప్పో బీడీలును సిగ
రెట్టు లతఁడు కాలుచు సిగరెట్లవలన
ధనము ఖర్చాయె నండె బీదతనము. 5

సీ॥ మూఁడణాల కొక్కటిగాఁగ మూఁడువాల్లు
పెట్టెలు సిగరెట్లు దినముఁబీల్చి తండ్రి
ఇచ్చిన ధనము తరుగఁగా నెగ్గుగొనక
చుట్టలకు మల్లె సిగరెట్ల పోకుమాని. 6

సీ॥ నోరుకంపెత్తె జనములెవ్వారు దఱికి
చేరక దఱికిఁ దానేఁగ దూరమేగు
చుంట కన్గొనిదుఃఖంబు నొందుచుండు
నైన చుట్టలుమానఁగా నరయఁడయ్యె. 7

గీ॥ ఇట్లు ధనముపోవ వెతల నెన్నియేని
గుడిచి తినఁగూడు కట్టఁగా గుడ్డలేక

ఒక్కదినము హఠాత్తుగా నొక్కరోడ్డు
పయిని బడివిడిచె నకట! ప్రాణములను 8

గీ|| తీసికొన్నను ఆత్మ్నలల్ తీసికొనఁగఁ
జాలు దేహముకల్గిన జనుఁడతండు
ఏలయింత త్వరగమరణించెనంచు
శవముకోసి పరీక్షను సలుపుటయును 9

గీ|| గుండెల నికొటైనువిషము కూడుకొనియె
నది పొగాకు త్రావఁగజేరెనంచు నతని
శవముఁగోసిన డాక్టరు సత్యమెఱిఁగి
తెలుపఁ జుట్టలోఁగల కీడుతెలిసె జనము. 10

ముట్టిన దెల్ల బంగారమగుట!.

(i)

గీ|| స్వర్ణపరుఁడను రాజు పాంచాల భూమి
నేలుచుండెఁ బ్రజలకెంతయేని సుఖము
గలుగఁ; నతఁడొక దినమున దలఁచెనాత్మ
"నెవరికిని లేని మహిమ గడింతు" ననుచు. 1

గీ॥ అనుచుఁ దలపోసి తలపోసి తనకు స్వర్ణ
మందుఁగాంక్ష హెచ్చగుటచే నతఁడుతాను
తాకినదియెల్ల పసిడిగాఁ దక్షణంబ
మాఱునటు వరమందఁగా మదిఁదలంచి 2

గీ॥ రాజ్యభారమ్ము మంత్రిపరమ్ము చేసి
ఒక్కవర్షమ్ము రేఁబవ లుగ్రతపము
సలిపి యీశుండు దఱినిల్వఁ గొలిచితాను
ముట్టినది స్వర్ణమగు వరమునడుగంగ 3

గీ॥ "రాజ! నీకెంతొ బంగారు రాశిగలదు
ఇంక బంగారు నేలయర్థింతు చెపుము
వేఱువరమిత్తుఁ గోరుమీ వెఱ్ఱిమాను"
యనిన నొందువరము నొల్లననియె రాజు. 4

గీ॥ "ముందెఱుంగమి నీరీతి బుద్ధిపుట్టెఁ
గానిదానితో సౌఖ్యమ్ము కాంచవీవు
అయిన నిత్తును గొమ్మ"ని యరిగెనీశుఁ
డంత స్వర్ణపరుఁడును గృహమ్ము చేరె" 5

గీ॥ రాజువచ్చెనటంచును బ్రజలు సంత
సమున మూఁగి స్వాగతములు సలిపి; రెన్ని
యేనలంకృతులను బురమెల్లఁ బండు
వోయనఁగఁ జేసి రెల్లరు నొక్కరీతి ౬

గీ॥ మంత్రులకుఁ బెద్దలకు దనమహిమఁ దెలియఁ
దోటలోనికి గొంపోయి తోఁచినట్టు
లెల్లచెట్లనంటుకొనుచు హేమవృత్త
ముల నొనర్చి చూపెఁ బ్రజలబ్బురమునొంద 7

గీ॥ రాజు సంతువస్తువు హేమరాశియగుచు
వఱలునను వార్తపురము నల్వంకలందు
వ్యాప్తినందఁగ నతని భాగ్యంబుఁ దలచి
ముఱియఁ జొచ్చి రాపురిఁగల నరులు కరము 8

గీ॥ అంత మధ్యాహ్నమగుటయు నఖిలజనులు
నింటికేగిరి రాజును నింటికేగి
స్నానమొనరింపఁబోవఁగ జలములెల్ల
వసిఁడియగుటచే మదిఁగడు విసువుకొనెను 9

గీ॥ పదియు రెండేండ్ల కూతురు ప్రాయమొప్ప
వచ్చి నేర్పుమై దండ్రికి వడ్డనమ్ము
సేసె షడ్రుచుల్ ప్రబలి రుచించునట్టి
భోజనమ్మును తేనికింపుకొలువంగ 10

గీ॥ కమ్మవాసన నల్గడల్ గ్రమ్ముచున్న
పిండివంటల నాకలి పెచ్చుపెరిగి
కడుపుఁ గొల్వఁగా నాతండు కడకుఁజేరి
ముద్దయెత్తఁగ స్వర్ణమై పోయెనద్ది. 11

గీ॥ మంచినీరెత్తెఁ ద్రావంగ మనసుగలిగి
యద్ది యపుడపసిడి నీరమగుటఁజూచి
ఆకలియు దప్పితీరక "హా! చెడితి" న
టంచు గూఁతుఁ గౌఁగిటఁ జేర్చి యఱచె నంత 12

గీ॥ కూతురు పసిండి బొమ్మయగుటయుఁ నృపతి
యేడ్వ నెల్లరు వచ్చి "యిదేమి?" యనినఁ
గర్మఫలమని చింతించెఁ గ్రమ్ముకొనిన
వారలెల్లరుఁ గరము విచారమంద. 13

ముట్టినదెల్లబంగారమగుట!

(ii)

గీ॥ కూతురు పసిండిబొమ్మయై కూలుటయును
దినఁగ భోజనమ్మది లేమి; తీర్చుకొనఁగ
వీలు లేక దాహము నాల్కవిఱుచుచుంట
దలఁచి తలఁచి రాజేడ్చెఁ జిత్తమ్ము విఱుగ 1

గీ॥ ఈశుఁడు మునుపు చెప్పిన హితముమదికి
జ్ఞాపకము వచ్చుటయు తనజ్ఞానహీన
త నుదిఁగోపరింపఁగ నీశుఁదలఁచి పెక్కు
గతుల నెన్నించి యాతని క్షమనుగోరె. 2

గీ॥ కండ్లనీరులు ధారలుగాఁగ నేడ్చు
చుండు వార్తఁ దెలిసికొని యూరివ్రజలు
"సర్వముం గలతేనికి జ్ఞానమొకఁడు
కొఱఁత యగుటచే దినుటకుఁ గూడువోయె 3

గీ॥ గంజినీరుత్రాగి సుఖముగాఁగ మనము
సౌఖ్యమందఁ గోట్లకొలది స్వర్ణమున్న

రాజు కుడువ భోజనమును ద్రావ నీరు
లేక చచ్చుచుండె"నని పలికిరి వగచి 4

సీ॥ స్వర్ణనరుడును మనము నీశ్వరునియందుఁ
జెప్పి భూమిపైఁబడిపొర్లి చేసిరక్ష
సేయ వేయని భగవంతుఁ జీరి వేడె
ఆకలియుడప్ప ప్రాణమ్ము లపహరింప 5

గీ॥ ఊపిరికృశించి చావు రానుండువేళ
దయతలంచి యీశ్వరుఁడు ప్రత్యక్షమాయె
స్వర్ణనరుఁడు కన్నీళ్ల నీశ్వరునిపదము
లంగడిగి కడుభక్తి చెలంగననియె. 6

గీ॥ బుద్ధివచ్చె నీశ్వర! తాముముద్దుగాఁగ
చెప్పినహితవు వినక నశించుచుంటి
నింకఁ గరుణింపకున్న జీవింపఁజాల
భక్తుఁడను దప్పుక్షమియించి బ్రదుకనిమ్ము. 7

గీ॥ అనిన వరమిత్తుఁగోరుమటన్న నతడు
"నన్ను దాకువస్తువులు స్వర్ణమ్ముగాఁగ
మాఱు"నని యెడి వరమును మఱలుపుఁడని
కోర"నట్లయగాఁగా"కనెఁ గూర్తిశివుఁడు. 8

గీ॥ మున్నుతన్నంటి స్వర్ణమైపోయినట్టి
యెల్లవస్తువులు తొలుతనెట్టులుండె
నట్లు కావింపుఁడన "నట్లె"యనియె నీశుఁ
డంతలోనవి యెల్లమార్పంది తోఁచె. 9

గీ॥ "బుద్ధికగ్గై"నను మునీశుఁ బూజసేసి
సెలవుగైకొని స్నానమ్ము సేసి పుత్త్రి
ప్రీతినొసఁగినది కుడిచి పేరుగలుగ
మంచిగా భూమి నేలుచు మనియె రాజు. 10

సింహము : కుందేలు.



గీ॥ ఒక్కయడవిలో నుగ్రమౌనొక్క సింగ
ము వసియించి మృగములఁ జంపుచుఁ గడుఁజెల

రేఁగదాని తీవ్రతను భరింపలేక
సర్వమృగములు నొకచోట సభనుజరిపి 1

సీ|| దినమునకొక మృగమ్మును దినెదునట్లు
సింగమునుగోరఁ దీరువు చేసి యెల్ల
మృగములును సింహముకడకు నేగి తమదు
కోర్కె తెలుపనట్లయని యొఁగూర్చినదియు 2

సీ|| మృగములును వంతులను నిర్ణయించుకొని ది
నమ్మున కొకమృగము బంపన్యాయరీతి
వచ్చు జంతువుఁదిని తృప్తివఱల నడవి
నేలుచుండె మృగమ్ముల కేలికయయి 3

సీ|| అంతనొకనాడు శశముతావంతురాఁగ
నెట్టులేని మృత్యువును దప్పించుకొనఁగ
నెంచి యొకయుపాయము చింతించి పెద్ద
తడవు సేసి సింహమ్మును దరిసెనవల 4

సీ|| అమ్మృగాధిపుఁ డెంతయో నదిరిపడుచు
నేల ప్రొద్దుతిరిగిన యిట్లువచ్చి
తీవు? భయము లేదె?యని గద్దించిపల్కె
ఎంతయో వినయమునటించి యనియె 5

గీ॥ మీరు రాజౌట యెఱుఁగనే? మీదునాజ్ఞ
మీరి మఱియొకసింగమ్ము చేరెనడవి
దాని తప్పించుకొని రాఁగఁదడవుసేయ
వలసివచ్చెను క్షమియింప వలయుదేవ!

గీ॥ వేఱురాజే యడవియందు వెలసెనొక్కొ?
చూపుమతని జంపెదనటంచు శశమువెను
వెంటనడువగా నొక్క బావికడఁజేర్చి
అమ్మృగపతి యిందువసించుననియె నదియు

గీ॥ బావిలోఁ దొంగిచూడఁగాఁ బ్రతిఫలించు
తనదు రూపువేఱొక సింగమనుచుఁ దలఁచి
ఏనుగలుగఁగా నీవురాజెట్టు లగుదు
వనుచు నూతిలో దుమికి సింహముచచ్చె

గీ॥ ఎల్లజంతువులునుస్తుతియించెశశము
ప్రాణములును నిలిచె నెట్టిబాధలేక
యడవిలోఁగల జంతువుల్ హాయిఁజెందె
చిన్న కుందేటి తెలివిచేఁ జిత్రముగను.

సంపూర్ణము.